

# గోదాదేవి రంగనాయకుల కళ్యాణం హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్

జగిత్యాల్ జిల్లా మెటుపల్లి మండలం సంస్థాన్ బండలింగాపూర్ గ్రామంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్,బీజేపీ మెటుపల్లి మండలం అధ్యక్షులు కొమ్ముల రాజ్ పాల్ రెడ్డి,బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి తిరుమలవాసు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్,సీనియర్ నాయకులు ఎర్ర రాజేందర్,గిన్నెల అశోక్, వడ్లకొండ శ్రీనివాస్,జంగిటి శ్రీధర్,కిషన్,గట్టయ్య,పిప్పెర గోపాల్,మారు రాజ్ కుమార్ రెడ్డి,గుండెని భూమయ్య,బీజేపీ మహిళా మోర్చ మండల అధ్యక్షులు విజయ,అల్గోటి శ్రీనివాస్,బద్దం రాజేందర్,రవీందర్,రాహుల్, తిరుమల్,బీజేపీ,బీజేవైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కోహెడలో ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్)జనవరి 12:సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం లో మార్కెట్ కమిటీ చైర్మన్. బోయిని నిర్మల జయరాజ్ ఆధ్వర్యంలో. ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయరాజ్ మాట్లాడుతూ ప్రియాంక గాంధీ రానున్న రోజుల్లో మరో ఉన్నత సాయి పదవులు పొందాలని ఇందిరా గాంధీ అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న ప్రియాంక గాంధీ వయినాడ్ పార్లమెంటు సభ్యురాలుగా భారీ మెజార్టీతో గెలుపొంది జాతీయస్థాయి రాజకీయాల్లో. పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి. మాజీ సర్పంచులు. జగన్ రెడ్డి లక్ష్మణ్. నరసింహారెడ్డి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ దూలం శ్రీనివాస్ గౌడ్,గాదాస్ రాజేందర్ చేపూరి శ్రీశైలం మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలకిషన్ రావుల శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. శివారెడ్డి. జిల్లా జనరల్ సెక్రెటరీ రాకేష్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ శ్రీశైలం లింగారెడ్డి సుభాష్ జయ కృష్ణ జాకిర్ తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల్ జిల్లా మెటుపల్లిలో డిఎస్పీ అడ్డూరి రాములు మీడియా సమావేశం

### పండగ వేళ జాగ్రత్తగా ఉండాలని చూచిన....

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి12: జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని చైనా మాంజా వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని గాలిపటాలు ఎగురవేసిటప్పుడు. సాధారణ దారాలు వాడి సంతోషంగా పండుగను జరుపుకోవాలని మెటుపల్లి డిఎస్పీ అడ్డూరి రాములు అన్నారు. మెటుపల్లి పట్టణంలోని డిఎస్పీ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ....చైనా మంజా వల్ల మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందని,ఎవరు విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా పిల్లలు గాలిపటాలు ఎగురవేసే తప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తెలియజేయాలని చెప్పారు. చైనా మాంజాను అమ్మినా,రవాణా చేసినా సమాచారం అందించాలని కోరారు. కోళ్ల పందేలు ఆడిన లేదా నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పండుగలకు వెళ్లే వారు ఇంటి వాళ్లకు చెప్పి వెళ్లాలని,విలువైన వస్తువులను లాకార్లలో వేసుకోవాలని చూచించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

మక్తల్ జనవరి 12 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామంలో లయన్స్ క్లబ్ మక్తల్ భీమా ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద విగ్రహానికి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డీవీ చారి, బృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ... వివేకానంద బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయమని అన్నారు. ముఖ్యంగా యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని ముందంజ వేయాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ కిరణ్ కుమార్ రెడ్డి, కోశాధికారి అంజన్ ప్రసాద్, అనుగొండ శ్రీనివాస్, రమేశ్ రావు, సూగురు జైపాల్ రెడ్డి, అంబాదాస్ రావు, నాగరాజు, మఠం వాదిరాజు, మామిళ్ల పృథ్వీరాజ్, సాయిజ్యోతి వెంకటయ్య, అంజిరెడ్డి, నేతలు ప్రశాంత్ కుమార్ రెడ్డి, రాజుల ఆశిరెడ్డి, నర్సిములు, మారుతీ గౌడ్, రాములు, ఓం ప్రకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ భోగి పండుగ ప్రజలందరికీ సకల భోగ భాగ్యాలను సుఖ సంతోషాలను అందించాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే కోరుకున్నారు.

## కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో వై నాడ్డ్ ఎంపీ జన్మదిన వేడుకలు



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 12: ప్రియాంక గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి కేక్ కట్ మిఠాయిల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..........................దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతనానికి పేద వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పక్షాన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షుడు ఖమ్మం నాగరాజు,పెద్దా పూర్ కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి నాగేశ్వర్ రెడ్డి,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు గంగోని బాలయ్య, రైతు జిల్లా నాయకులు సుర కంటి నారాయణరెడ్డి, రాజరాజేశ్వర్,ఆటో కన్సల్టెంట్ చైర్మన్ కొమ్మల వెంకటరెడ్డి,రిషిత ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ పుదుకరం ఈశ్వర్ రెడ్డి తదితర నాయకుడు పాల్గొన్నారు..

## రూ.లక్ష కోట్లతో పాలమూరు అభివృద్ధి

### స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మహబూబ్‌నగర్: పాలమూరు-రంగారెడ్డి, కేఎల్ఐ, నెట్టెంపాడు, భీమా తదితర పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి పాలమూరును కోనసీమలా సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. వచ్చే నాలుగేళ్లలో పాలమూరు అభివృద్ధికి రూ.లక్ష కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. తిమ్మాజిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి, బిజినేపల్లి మండలంలోని పాలెం, నాగర్‌కర్నూల్ మండలంలోని శ్రీపురం, తాడూరు మండలంలోని ఇంద్రకల్ గ్రామాల్లో ఉప కేంద్రాలకు ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి శంకుస్థాపన చేశారు. 7310 ఎకరాలకు సాగునీరు అందించేందుకు బిజినేపల్లి మండలం శాయినిపల్లిలో రూ.76.95 కోట్లతో నిర్మించిన మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్‌రెడ్డి అధ్యక్షతన మార్కండేయ ఎత్తిపోతల పథకం వద్ద, నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. రూ.38వేలతో మొదలు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వం వదిలేసిందన్నారు. నార్లాపూర్ భూనిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వకుండా జీవో నంబర్ 123తో పరిహారమిచ్చి వారికి అన్యాయం చేసిందని, వారిని ఆదుకుంటామన్నారు. ఈ ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న గ్రామాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీని సంపూర్ణంగా అమలు చేస్తామన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని ఉమామహేశ్వర, చెన్నకేశవ ఎత్తిపోతల పథకాలను పూర్తిచేస్తామన్నారు. భారాస హయాంలో మార్కండేయ ఎత్తిపోతల పథకానికి తొలుత రూ.76 కోట్లు కేటాయించి, మళ్లీ రివైజ్ చేసి రూ.83 కోట్లకు పెంచిందన్నారు. రూ.6 కోట్లు కేటాయించి రూ.4కోట్లు విడుదల చేసి, ప్రాజెక్టు పనులు పూర్తిచేశామని చెబుతూ రైతులను మోసగించారని మండిపడ్డారు.



## కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా: ఎమ్మెల్యే

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 12: కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటానని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు. బిక్కనూర్కు చెందిన పట్టణ బీజేపీ అధ్యక్షుడు నరసింహులు తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ నాయకులు ఉన్నారు.



## జగిత్యాల లోని షాపుల్లో వరస చోరీలు

### జగిత్యాల్ లో 4 షాపులు కొడిమ్యాల మం.పుదూరులో చోరీ

జగిత్యాల్.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 12: అంతర్రాష్ట్ర షట్టర్ లిఫ్టింగ్ దొంగల ముఠా ఈ దొంగతనాలకు పాల్పడగా,అదే ముఠా కరీంనగర్ కమిషనరేట్ లోని గంగాధర మండలంలో కూడా దొంగతనాలు చేసింది. జగిత్యాల పట్టణంలో నాలుగు షెటర్లలో లిఫ్ట్ చేసి దొంగతనం చేసి షాప్ కౌంటర్లలో ఉన్న ?23,300 నగదు ఎత్తుకెల్లారు. ఈ దొంగల ముఠాను పట్టుకోవడానికి జగిత్యాల పోలీసులు నాలుగు బృందాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. త్వరలోనే నిందితులను పట్టుకోవడం జరుగుతుంది. పోలీసులు సకాలంలో స్పందించకుంటే ఈ ముఠా ఇంకా కొన్ని షాపులో దొంగతనాలకు పాల్పడేది. ఈ సంఘటనకు ముందు నిజామాబాద్ కమిషనరేట్ లోని నిజాంబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లోనూ,డిచ్పల్లి పోలీస్ స్టేషన్లోనూ కూడా ఈ ముఠా దొంగతనాలు చేసింది. సైబరాబాద్ కమిషనరేట్ లోని మియాపూర్ పోలీస్ స్టేషన్లోనూ,ఆర్సీపురం పోలీస్ స్టేషన్లోను ఇదే గ్యాంగ్ దొంగతనాలకు పాల్పడిందని తెలిపిన సీఐ వేణుగోపాల్..



## హుస్నాబాద్‌లో ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం )జనవరి 12:సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్వామి వివేకానంద 162 వ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంసాని రాకేష్ మాట్లాడుతూ వివేకానంద యువతకు స్ఫూర్తి. మనమంతా దేశ నిర్మాణం కోసం పని చేయాలి అంటూ ఈయన యొక్క మార్గంలోనే ఏబీవీపీ అనే సంస్థ నడుస్తా ఉంది మనందరం కూడా అదేవిధంగా నడుస్తూ సమాజాన్ని మార్చి చూపించాలని వివేకానందుని మాట ఏబీవీపీ బాట అనే నినాదంతో సాగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు రాజు. నగర సంయుక్త కార్యదర్శులు రాహుల్. చరణ్. ప్రభుత్వ జూనియర్ కళాశాల సెక్రటరీ అంజి. మనోజ్. సృజన్. రిత్విక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సేవాదళ్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా గోవిందు రమేష్

వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం)జనవరి12: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షునిగా కోహెడ మండల కేంద్రానికి చెందిన గోవిందు రమేష్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి చేతుల మీదుగా రమేష్ బాధ్యతలు తీసుకున్నారు తన నియమానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు గోవిందు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.